
ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్
STATE VISION

ఆదివారం 20-09-2026 పేజీలు : 16

## కస్తూర్బా గాంధీ పాఠశాల, మోడల్ పాఠశాలను
# ఆకస్మిక తనిఖీ

- విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టాలి
- అల్లాదుర్గం కోర్ట్ న్యాయమూర్తి శ్రీమతి ఏ.సుచరిత

మెదక్ /రేగోడ్ సెప్టెంబర్ 19(విజన్ ఆంధ్ర ): రేగోడు మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, మోడల్ పాఠశాలను శనివారం అల్లాదుర్గం కోర్ట్ న్యాయమూర్తి శ్రీమతి ఏ సుచరిత ఆకస్మికంగా తనిఖీ చేశారు.



6 పేజీలో...

# వానలో తడిసేది పోలీసోడే...

కానీ ఆగేది విధి కాదు: సిబ్బందికి రైన్ కోట్లు అందజేసిన ఎస్పీ జానకి

డీజీపీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసులకు భద్రతా కిట్లు పంపిణీ

- సిబ్బంది ఆరోగ్యానికే తొలి ప్రాధాన్యత అన్న ఎస్పీ

తెలంగాణ స్టేట్ బ్యూరో,మహబూబ్ నగర్, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర): జోరు వాన కురుస్తున్నా... రోడ్డుపై నిలబడి ట్రాఫిక్ ను కంట్రోల్ చేసేది పోలీసే. బందోబస్తులో రాత్రంతా తడిసేది పోలీసే. అలాంటి పోలీసుల కష్టాన్ని గుర్తించి మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ వినూత్నంగా స్పందించారు.



13 పేజీలో...



## జేఎన్‌టీయూహెచ్ సుల్తాన్‌పూర్‌లో
# వైభవంగా వినాయక నిమజ్జనం

- కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. విశ్వనాథ రాజు

చౌటకూర్ సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర):- జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ చౌటకూర్ మండలంలోని సుల్తాన్‌పూర్‌లో వినాయక నిమజ్జనం వేడుకలు సాగింది.

13 పేజీలో...

## విద్యాభివృద్ధికి రాష్ట్ర
# ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..
- కేజీబీవీలో అదనపు తరగతి గదులు, ప్రయోగశాల ప్రారంభోత్సవం..

4 పేజీలో...

# గంజాయిపై ఉక్కుపాదం

- సాగు చేస్తే సంక్షేమ పథకాలు నిలిపివేతకు సిఫార్సు
- గుండాల గోండు గూడలో 'పోలీసులు మీకోసం'.. 200 మందికి ఉచిత వైద్య పరీక్షలు

నార్నూర్,సెప్టెంబర్ 19(విజన్ ఆంధ్ర ) : గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కోరారు.

8 పేజీలో...

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు సింగరేణి జీఎం, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కలిసి 24, 25వ డివిజన్లలో క్షేత్రస్థాయి పర్యటన..

5 పేజీలో...

# కుటుంబ సభ్యులతో కలిసి మట్టి వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేసిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ : జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా శనివారం కుటుంబ సభ్యులతో కలిసి నిమజ్జనం చేశారు.

అప్పన్నపల్లి సమీపంలోని మయూరి పార్క్ ఎదురుగా మహబూబ్‌నగర్ నగర పాలక సంస్థ ఏర్పాటు చేసిన కృత్రిమ బేబీ పాండ్‌లో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

వినాయక నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కృత్రిమ బేబీ పాండ్ వద్ద అవసరమైన ఏర్పాట్లు చేశారు.



## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

భూపాలపల్లి సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర ) పట్టణంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో వరంగల్ మాజీ జడ్పీ చైర్పర్సన్ �d భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, ప్రజలందరికీ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ, భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా నిర్వహించుకోవాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజ మరియు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో సిద్ధి వినాయక మండలిలో ఘనంగా 5వ రోజు మహా అన్నదానం..

నస్పూర్ (మంచిర్యాల): టీఎన్జీవో హౌసింగ్ కాలనీలోని శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద శనివారం 5వ రోజు మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ముసుకుల రజిత-కుమారస్వామి, జోగుల శ్రీదేవి-ప్రభాకర్ దంపతుల సౌజన్యంతో ఈ అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, వినాయక నవరాత్రులను పురస్కరించుకుని దాతల సహకారంతో నిత్యం ప్రతిరోజు మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం అల్పాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాతలైన దంపతులను సొసైటీ తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు గుండేటి యోగేశ్వర్, కస్తూరి నాగేశ్వర్, సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్, ఉపాధ్యక్షులు సైండ్ల మొండయ్య, నాయకులు పుప్పాల హనుమంతరావు, పొన్న మల్లయ్య, బాపురావు, శ్రావణ్ కుమార్, రాజేశ్వర్, వాసు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గడ్డి మందును పిచికారి చేయించిన సర్పంచ్

నిజామాబాద్ సెప్టెంబర్19:( విజన్ ఆంధ్ర ): మోర్తాడ్ గవర్నమెంట్ హాస్పిటల్‌లో గడ్డి మందు పిచికారి చేయడం జరిగింది సర్పంచ్ భోగ ఆనంద్ ఉప సర్పంచ్ సామ శీను డాక్టర్ వివేక్ వార్డ్ మెంబర్స్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ సేవ భావం కలిగిన వ్యక్తులు ఎడ్డి రాజేశ్వర్ కమటం అనంతరావు హాస్పిటల్ తో పాటు ఎమ్మార్వో ఆఫీస్ డిగ్రీ కాలేజ్ మోర్తాడ్ బస్టాండ్ కస్తూర్బా పాఠశాల గర్ల్స్ హాస్టల్ ఎస్సీ బాయ్స్ హాస్టల్ జెహెచ్ఎస్ స్కూల్ వీటన్నిటిలో గడ్డి మందు పిచికరించడం జరిగింది.

అలాగే మోర్తాడ్ గవర్నమెంట్ హాస్పిటల్ లో ఈ నెల ఆఖరిలోపు డెలివరీ ఆపరేషన్స్ చేయడం జరుగుతుంది మనకు అందుబాటులో డాక్టర్స్ ఉన్నారు కాబట్టి అందరూ ఉపయోగించుకోగలరని ప్రైవేట్ హాస్పిటల్ వద్దు గవర్నమెంట్ హాస్పిటల్ ముద్దు మన ఊరు మన హాస్పిటల్ మోర్తాడ్ చుట్టుపక్కల ఉన్న ప్రజలు అందుబాటులో ఉన్న హాస్పిటల్ ఉపయోగించుకోగలరని సర్పంచ్ ఉప సర్పంచ్ కోరడం జరిగింది




# జాతీయ స్వచ్ఛంద రక్తదాన అవగాహన ర్యాలీ

### పాల్గొన్న జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్

మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 19 విజన్ ఆంధ్ర శనివారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి జాతీయ స్వచ్ఛంద రక్తదానం సంబంధించిన కార్యక్రమముల కోసం అవగాహన ర్యాలీని ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్. ఈ ర్యాలీలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ అశోక్ కుమార్ డాక్టర్ సుధాకర్ నాయక్ డాక్టర్ శ్రీధర్ వైద్యులు వైద్య సిబ్బంది రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు సికిల్స్ తలసీమియా స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఎన్జీవోలు ఆరోగ్య ఆశా కార్యకర్తలు నర్సింగ్ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు కార్యక్రమాలు చేపట్టుతున్నట్లు ఇందులో భాగంగా రక్తదానం ప్రాముఖ్యత గురించి తెలియజేయడం మానవత్వం అని, ఒక చుక్క రక్త దానం చేయండి ప్రాణాలను కాపాడండి అనే నినాదంతో గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 1వ తేదీన రక్తదాన వైద్య శిబిరాలు జిల్లాలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేసిసారు ముఖ్యంగా రక్తము యొక్క అవసరము చాలా అవసరము గర్భవతులు బాలింతలు సికిల్ సెల్ కలిసి మీ క్రిటికల్ కేర్ రోగులు అందరికీ చాలా అవసరం కాబట్టి ప్రజలు సచ్చేంతంగా రక్తదానంలో పాల్గొని తమ వంతు



కర్తవ్యాన్ని చేయాలని కోరినారు జిల్లాలోని ఆరోగ్య సిబ్బంది అవగాహన కలిగించాలని ఆదేశించారు ఈ అవగాహన ర్యాలీలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ రషీద్ అల్లాడి శ్రీనివాస్ నాందేవ్ పుట్ట సత్తయ్య వెంకటేశ్వర్లు వైద్యులు డాక్టర్ రమ్య డాక్టర్ అమన్ రెడ్ క్రాస్ శ్రీ మహేందర్ వారి సిబ్బంది తలసీమియా అధ్యక్షులు శ్రీనివాస్ వారి సిబ్బంది నర్సింగ్ అధికారులు ఐసీటీసీ సిబ్బంది దిశా సిబ్బంది ఎన్జీవోలు పాల్గొన్నారు

# గణేష్ భవన్ లో ప్రతిష్టించిన మట్టి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్

మహబూబ్‌నగర్ : వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం తరఫున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీలు అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు. శనివారం తెలంగాణ చౌరస్తా సమీపంలోని శ్రీ గణేష్ భవన్‌లో మహబూబ్‌నగర్ జిల్లా గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన మట్టి గణపతి విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం అభినందనీయమన్నారు. మట్టి గణపతిని ఏర్పాటు చేయడం ద్వారా గణేష్ ఉత్సవ సమితి ప్రజలకు మంచి సందేశాన్ని అందించిందని, ఇది ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

వినాయక విగ్రహాల నిమజ్జనానికి జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. 5 అడుగుల లోపు విగ్రహాల నిమజ్జనానికి మహబూబ్‌నగర్ నగర పాలక సంస్థ పరిధిలో మూడు కృత్రిమ బేబీ కుంటలను ఏర్పాటు చేసి ఇప్పటికే అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. అప్పన్నపల్లి సమీపంలో మయూరి పార్క్



ఎదురుగా గంగోస్కుంట వద్ద రెండు, పంచవటి పాఠశాల సమీపంలో పార్క్ వద్ద ఒక కృత్రిమ బేబీ కుంటను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

పెద్ద గణపతి విగ్రహాల నిమజ్జనానికి కూడా అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు గణేష్ ఉత్సవ సమితి సభ్యులతో చర్చించినట్లు చెప్పారు. బీచుపల్లి వద్ద నిమజ్జనానికి అవసరమైన నీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గద్వాల జిల్లా కలెక్టర్‌తో కూడా మాట్లాడి అవసరమైన ఏర్పాట్లను సమన్వయం చేస్తున్నామని పేర్కొన్నారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, నిమజ్జన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రజలు, ఉత్సవ కమిటీలు, అధికారులు పరస్పరం సమన్వయంతో వ్యవహరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు.

ప్రజల సహకారంతోనే గణేష్ ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. నిమజ్జన సమయంలోనూ ప్రజలు అధికారులకు సహకరిస్తూ జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత తహసీల్దార్లతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. భవిష్యత్‌లోనూ ప్రజలు, ఉత్సవ కమిటీలు అధికారులకు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గణేష్ ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి, కార్యదర్శి ఎం.బాలయ్య, సహాయ కార్యదర్శి లక్ష్మణ్, వి.హెచ్.పి. నగర అధ్యక్షుడు రెబ్బ విఘ్నేష్, సభ్యులు చేపల హనుమంతు, రాములు, మల్యాద్రి, కార్పొరేటర్లు ప్రవీణ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉరి వేసుకుని వ్యక్తి మృతి

లక్షెట్టిపేట సెప్టెంబర్, 19 (విజన్ ఆంధ్ర ) పట్టణంలోని భగత్ సింగ్ నగర్ కు చెందిన గుర్రాల జయకర్ అనే 40 సంవత్సరాల వ్యక్తి ఇంటి సమీపంలోని వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడని ఎస్సై గోపతి సురేష్ శనివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. అందరికీ పెళ్లి లయ్యాయి. మృతునికి కుటుంబ కలహాలతో నిన్న గొడవలు జరగగా మృతుడు తన సోదరులకు ఫోన్ చేసి నాకు ఇంట్లో కుటుంబ కలహాలతో ఎప్పుడు గొడవ జరుగుతుంది నాకు బతకడం ఇష్టం లేదు అని ఫోన్ చేసి చెప్పి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి సోదరుడు గుర్రాల చంద్రమౌళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గణేష్ గడ్డ వద్ద భక్తి,శ్రద్ధలతో ప్రత్యేక పూజలు

మెదక్ /రేగోడ్ సెప్టెంబర్ 19(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండలంలోని ప్రసిద్ధ గణేష్ ఆలయం (గణేష్ గడ్డ) వద్ద ఎల్.రాజ్ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణనాథునికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం ఆలయానికి వచ్చిన భక్తుల కోసం తీర్థ,అన్న ప్రసాదం వితరణ ఏర్పాటు చేశారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని తీర్థ, అన్న ప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శంకర్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ సంతోష్ కుమార్,మాజీ ఎంపీటీసీ గొల్ల నర్సింలు,డబ్బుల రాజు,సతీష్ గౌడ్, పెంటయ్య,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులు త్వరగా కొలిక్కి తేవాలి

**-సీసీటీఎన్ఎస్‌లో వివరాల నమోదులో జాప్యం వద్దు**

**- బెల్లంపల్లి 1 టౌన్ స్టేషన్‌లో డీసీపీ భాస్కర్ తనిఖీ**



బెల్లంపల్లి సెప్టెంబర్ 19 విజన్ ఆంధ్ర : పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పరిష్కరించాలని మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ పోలీసు అధికారులను ఆదేశించారు. బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్‌ను శనివారం సందర్శించిన ఆయన స్టేషన్ నిర్వహణ, రికార్డులు, సీసీటీఎన్ఎస్ నమోదు, పెండింగ్ కేసుల పురోగతిని పరిశీలించారు.

ఆన్‌లైన్ నమోదుపై ప్రత్యేక దృష్టి

కేసులకు సంబంధించిన వివరాలను సీసీటీఎన్ఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. దర్యాప్తులో సేకరించిన సాక్ష్యాధారాలను డిజిటల్ రూపంలో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా చూడాలని, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సీఐ శ్రీనివాసరావు కు సూచించారు.

ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డీసీపీ తెలిపారు. ప్రజలకు పారదర్శకంగా, నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం

మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నేరాల నియంత్రణతోపాటు రోడ్డు భద్రతపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకుని పోలీసులపై నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు.

# స్కూల్ విద్యార్థి పై దాడి చేసిన ఆర్టీసీ డ్రైవర్ ను తక్షణమే ఉద్యోగం నుండి తొలగించాలి

**-ఎస్ ఎఫ్ ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు**

మహబూబాబాద్ బ్యూరో సెప్టెంబర్ 19(విజన్ ఆంధ్ర ):లిఎస్ ఎఫ్ ఐ మహబూబాబాద్ పట్టణ కమిటీ అధ్వర్యంలో తొర్రూర్ ఇంచార్జ్ డిపో మేనేజర్ కళ్యాణి గారికి వినతి పత్రం అందజేతలి లివిద్యార్థి పై పరుష పదజాలంతో రెచ్చిపోయి, దాడి చేసిన ఆర్టీసీ డ్రైవర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ నేతలు డిమాండ్‌లి లిఆర్టీసీ డ్రైవర్ పై చర్యలు తీసుకోకపోతే, విద్యార్థులతో కలిసి డిపో ముట్టడిస్తామని ఎస్ఎఫ్ఐ నేతలు హెచ్చరికలి లిఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ సింహాద్రి,జిల్లా సహాయ కార్యదర్శి గుండ్ల రాకేష్, పట్టణ నాయకులు పవన్,నిఖిల్, మహేష్,వినయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారులి




# జీవో 97 రద్దు చేయాలని పాలిటెక్నిక్ విద్యార్థుల పోరుబాట

**- వంటావార్పుతో నిరసన..**

**- విద్యార్థులకు అధ్యాపకుల సంపూర్ణ మద్దతు..**

బెల్లంపల్లి సెప్టెంబర్ 19 విజన్ ఆంధ్ర : తెలంగాణ ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ , శక్తి పథకాల పరిధిలో పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను విలీనం చేస్తూ జారీ చేసిన జీవో నంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పాలిటెక్నిక్ విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరసనల్లో భాగంగా శనివారం విద్యార్థులు వంటావార్పు కార్యక్రమం నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి పాలిటెక్నిక్ అధ్యాపకులు కూడా పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటించి విద్యార్థులతో కలిసి ఆందోళనలో పాల్గొన్నారు. జీవో 97 వల్ల పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ స్వరూపమే మారిపోయే ప్రమాదం ఉందని విద్యార్థులు, అధ్యాపకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తిచేసిన విద్యార్థులకు ఈసెట్ ద్వారా బీటెక్ రెండో సంవత్సరంలో లేటరల్ ఎంట్రీ పొందే అవకాశం ఉందని, కొత్త విధానం వల్ల భవిష్యత్తులో ఈ ఉన్నత విద్యా అవకాశంపై అనిశ్చితి ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. డిప్లొమా తర్వాత బీటెక్, ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.

టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను పరిరక్షించాలి...

పాలిటెక్నిక్ విద్య కేవలం ఉద్యోగ నైపుణ్య శిక్షణ కాదని, సాంకేతిక పరిజ్ఞానం, అకడమిక్ విద్యను అందించే ప్రత్యేక విద్యా వ్యవస్థ అని






విద్యార్థులు పేర్కొన్నారు. పాలిటెక్నిక్ కోర్సులను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడం వల్ల భవిష్యత్తులో వాటి విద్యా విలువ తగ్గే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణకు పరిమితం చేయకుండా పాలిటెక్నిక్ విద్యకు ఉన్న సాంకేతిక, ఉన్నత విద్యా అవకాశాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

ఫీజులు, రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలి...

స్కిల్ యూనివర్సిటీ విధానంలో ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యం పెరిగితే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో చదివే పేద, మధ్యతరగతి, గ్రామీణ విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడే అవకాశం ఉందని నిరసనకారులు పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు అమలయ్యే రిజర్వేషన్లు భవిష్యత్తులో ఎలా కొనసాగుతాయో ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలని కోరారు.

ఎస్, బి, టి, ఈ, టి ఎ ఏ,ఐ,సి,టి,ఈ, గుర్తింపుపై ఆందోళన....

పాలిటెక్నిక్ కోర్సుల నిర్వహణలో ప్రస్తుతం ఉన్న ఎస్, బి, టి, ఈ, టి. గుర్తింపు, ఏ,ఐ,సి,టి,ఈ నిబంధనలు కొనసాగుతాయా లేదా అనే అంశంపై స్పష్టత ఇవ్వాలని విద్యార్థులు, అధ్యాపకులు డిమాండ్ చేశారు. గుర్తింపు విషయంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని కోరారు. ముఖ్యంగా డిప్లొమా అర్హతతో లభించే వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిక

జీవో 97ను రద్దు చేయాలని కోరుతూ ఇప్పటికే విద్యార్థులు క్లాస్ బంక్‌లు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తాజాగా వంటావార్పు కార్యక్రమంతో ఆందోళనను మరింత ఉధృతం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం వెంటనే స్పందించి జేఏసీతో చర్చలు జరపాలని కోరారు. జీవో 97ను రద్దు చేసే వరకు, పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థకు ఎలాంటి నష్టం జరగకుండా స్పష్టమైన హామీ ఇచ్చే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని విద్యార్థులు, అధ్యాపకులు స్పష్టం చేశారు.

# 22ఏ పేరుతో రైతులపై ఆంక్షలా?



**- హామీలను పక్కనపెట్టి భూ సమస్యలతో సతాయిస్తున్నారు: దుర్గం చిన్నయ్య...**

బెల్లంపల్లి సెప్టెంబర్ 19 విజన్ ఆంధ్ర : ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య విమర్శించారు. కాసిపేట మండలం పల్లంగూడ గ్రామపంచాయతీ పరిధిలోని గోండుగూడలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజనుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వం.. ఇప్పుడు 22ఏ భూ జాబితా పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. రైతుల భూములపై ఆంక్షలు విధించడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 22ఏ జాబితాలో ఉన్న అర్హత కలిగిన భూములను వెంటనే తొలగించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. గిరిజనులు, రైతుల భూముల పరిరక్షణకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫ్లెక్సీల తొలగింపుపై ఆగ్రహం

**- కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత..**

నస్పూర్ (మంచిర్యాల),సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర): పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను రాత్రికి రాత్రే తొలగించడంపై నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎంపీ పర్యటన నిమిత్తం స్వాగత ఫ్లెక్సీలను ఏర్పాటు చేయగా, ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా మున్సిపల్ కమిషనర్, సిబ్బంది వాటిని తొలగించడం పట్ల మండిపడ్డారు.

దళిత ఎంపీ అయిన గడ్డం వంశీకృష్ణ ఫ్లెక్సీలను ఉద్దేశపూర్వకంగా తొలగించిన మున్సిపల్ అధికారుల తీరును తీవ్రంగా ఖండిస్తూ, బాధ్యులైన కమిషనర్ మరియు సంబంధిత సిబ్బందిపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రజాప్రతినిధులకు ఇచ్చే గౌరవం ఇదేనా



అని ప్రశ్నించారు. బాధ్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ బంగ్లాలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**- వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు**

**- ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించాలి**

మహబూబ్‌నగర్ కలెక్టర్ బంగ్లా ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా శనివారం పాల్గొన్నారు. అంతకుముందు బంగ్లా ఆవరణలో ప్రతిష్టించిన వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు వినాయక చవితి వేడుకలను సుఖసంతోషాలతో, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.

వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం జిల్లా యంత్రాంగం అన్ని అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసిందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు




చేసిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ, నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, అప్రమత్తంగా నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎ. శ్రీనివాసులు, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.. -**

## కేజీబీవీలో అదనపు తరగతి గదులు, ప్రయోగశాల ప్రారంభోత్సవం..

భూపాలపల్లి సెప్టెంబర్ 19,రేగొండ, (విజన్ ఆంధ్ర న్యూస్ ) : భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులు మరియు ఆధునిక ప్రయోగశాలలను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా శనివారం హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలతో సన్మానించారు.ప్రారంభోత్సవం అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందించాలనే లక్ష్యంతో అదనపు తరగతి గదులు, ప్రయోగశాలలు, హాస్టల్ సౌకర్యాలు, డిజిటల్ విద్యా వనరులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని హాస్టళ్లలో మరియు నివాస పాఠశాలల్లో మెస్ చార్జీలను పెంచి నాణ్యమైన ఆహారం అందించేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. అలాగే విద్యార్థులు ఆకలితో పాఠశాలకు రాకుండా ఉ



ండేందుకు ప్రీ-ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు అల్పాహార (బ్రేక్‌ఫాస్ట్) కార్యక్రమాన్ని అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు.అదేవిధంగా భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండలం చల్లగరిగ గ్రామ ప్రభుత్వ పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా అభివృద్ధి చేసి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న ఆహారం నాణ్యత, వసతి సౌకర్యాలు, బోధన విధానం, తాగునీరు, పరిశుభ్రత వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు తమకు అందుతున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేయగా, ఇంకా అవసరమైన సదుపాయాల గురించి కూడా ఎమ్మెల్యే గారికి వివరించారు.విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించి మరింత మెరుగైన వాతావరణంలో విద్యను అభ్యసించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి , విద్యాశాఖ అధికారులు, ఎమ్మార్వో శ్వేత, ఎంపీడీవో వెంకటేశ్వరరావు ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మనోరమ, కాంట్రాక్టర్ సూరం రవీందర్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్నమి రవి, రేగొండ గ్రామ కమిటీ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, రేగొండ సర్పంచ్ మౌనిక అంజి తిరుమలగిరి, సర్పంచ్ చల్లగురుగుల సుదర్శన్, పెద్దంపల్లి సర్పంచ్ గడ్డ రఘు, నాయకులు మాజీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, జిల్లా కార్యదర్శి మేకల బిక్షపతి మోడం ఉమేష్ గౌడ్ మాజీ ఎంపిటిసి మైసా సుమలత బిక్షపతి సీనియర్ నాయకులు కోలేపాక సాంబయ్య నిమ్మల విజేందర్ పల్నాటి శీను, బిసి సెల్ అధ్యక్షులు పొనుకోటి వీరబ్రహ్మం. ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రవీందర్ పోచంపల్లి ఉపసర్పంచ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు వార్డు మెంబర్లు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు

- విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కూన శ్రీనివాస్ గౌడ్
- అన్నదానంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డింపు



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : గాజులరామారం విలేజ్‌లో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో కేకేఎం ట్రస్ట్ అధినేత, మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఆయన కుమారుడు కూన సాయి చరణ్ గౌడ్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు కూన శ్రీనివాస్ గౌడ్, కూన సాయి చరణ్ గౌడ్‌లను శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మండప నిర్వహణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఇంద్రసేనారెడ్డి, బాలరాజు, పెంటరెడ్డి, సంజీవరెడ్డి, యాదగిరి, రాఘవేందర్ గౌడ్, వంశీ గౌడ్, కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు సింగరేణి జీఎం, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కలిసి 24, 25వ డివిజన్లలో క్షేత్రస్థాయి పర్యటన..



నస్పూర్ (మంచిర్యాల), సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర): ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే తన ప్రథమ లక్ష్యమని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు స్పష్టం చేశారు.
మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24, 25వ డివిజన్లు సింగపూర్, తాళ్లపల్లి ఆర్.ఆర్. కాలనీ లో శనివారం సింగరేణి జీఎం శ్రీనివాస్‌తో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీల్లో కలియదిరుగుతూ స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు తదితర మౌలిక వసతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
ప్రజలు ప్రస్తావించిన సమస్యలను అక్కడికక్కడే పరిశీలించిన ఎమ్మెల్యే, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సమస్యలను త్వరితగతిన, యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి సమస్యలను గమనించి పరిష్కారం చూపడమే ప్రజాప్రతినిధిగా తన కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు.
ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, స్థానిక కార్పొరేటర్లు బోడ్డు పద్మ-తిరుపతి, తోట రజిత-శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మహిళా నేతలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెస్ట్ వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర, సెప్టెంబర్ 18: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి బి. సౌజన్య శుక్రవారం అమీన్‌పూర్‌లోని శ్రీవాణి నగర్‌లో ఉన్న నెస్ట్ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులతో ఆమె ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధాశ్రమంలో వారికి అందుతున్న వసతులు, ఆహారం, వైద్య సదుపాయాలు, పరిశుభ్రత, భద్రత, తదితర అంశాలను పరిశీలించారు. వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధుల అవసరాలు, సమస్యలను అడిగి తెలుసుకొని, వారికి అవసరమైన న్యాయపరమైన సహాయం మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించారు. వృద్ధుల హక్కుల పరిరక్షణకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందుబాటులో ఉంటుందని తెలిపారు. వృద్ధులను గౌరవించడం, వారి పట్ల ప్రేమాభిమానాలతో వ్యవహరించడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఆమె పేర్కొన్నారు. వృద్ధులు తమకు ఎదురయ్యే ఏవైనా న్యాయపరమైన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ



సహాయం పొందవచ్చని తెలిపారు. అలాగే వృద్ధాశ్రమంలో వృద్ధులకు అందుతున్న సేవలను నిరంతరం పర్యవేక్షిస్తూ, వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకులు, సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

# పోచమ్మ చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ భాస్కర్...

## 2,800 విగ్రహాలు.. పటిష్ట భద్రతా ఏర్పాట్లు

బెల్లంపల్లి, సెప్టెంబరు 19 విజన్ ఆంధ్ర : గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ తెలిపారు.

బెల్లంపల్లి పట్టణం, పరిసర ప్రాంతాల నుంచి వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగే పోచమ్మ చెరువు వద్ద శనివారం ఆయన ఏర్పాట్లను , సబ్‌కలెక్టర్ మనోజ్, ట్రైనీ కలెక్టర్ ,మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి లతో కలిసి నిమజ్జన మార్గం, చెరువు పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.

నిమజ్జన శోభాయాత్ర సజావుగా సాగేందుకు మార్గంలోని గుంతలను పూడ్చి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రాంతంలో తగినంత వెలుతురు ఉండేలా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువులో డ్రెడ్జింగ్ ద్వారా లోతు పెంచడంతో పాటు అవసరమైన తాత్కాలిక ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.
పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మూడు షిఫ్టుల్లో పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా సుమారు 2,800 వినాయక విగ్రహాల నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో నిర్వాహకులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీసీపీ సూచించారు. నిమజ్జన పాయింట్ల వద్ద చిన్నారులు, వృద్ధులు, ఈత రాని వారు నీటి వద్దకు వెళ్లకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రధాన నిమజ్జన పాయింట్ల వద్ద మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.

బెల్లంపల్లి, తాండూర్, గూడెం, గోదావరి, చెన్నూర్, తదితర ప్రాంతాల్లోనూ భద్రతా చర్యలను కట్టుదిట్టం చేస్తున్నట్లు చెప్పారు. విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ తీగలు, కేబుల్ వైర్ల ఎత్తును ముందుగానే పరిశీలించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అన్ని నిమజ్జన పాయింట్లను జియో ట్యాగింగ్ చేసి పోలీస్ అధికారులు పగలు, రాత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

గణేష్ నిర్వాహకులు , ప్రజలు పోలీస్ శాఖ సూచనలు, భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గణేష్ నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని డీసీపీ కోరారు.

కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ , మున్సిపల్ అధికారులు, బెల్లంపల్లి రూరల్ ఇన్‌స్పెక్టర్ హనోక్, టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, టూ టౌన్ ఎస్ఐ తిరుపతి, మున్సిపల్ పోలీస్ అధికారులు,, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రేగొండ ఒకటవ అంగన్వాడి కేంద్రంలో పోషణ మహోత్సవం..

భూపాలపల్లి జిల్లా,సెప్టెంబర్ 19 రేగొండ విజన్ ఆంధ్ర )రేగొండ మండల కేంద్రంలోని ఒకటవ అంగన్వాడి సెంటర్లో శనివారం పోషణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి సెంటర్ కార్యకర్త మాదగాని సుజాత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపర్వైజర్ సరోజన హాజరై బరువు తక్కువ ఉన్న పిల్లల తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని ఆమె తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో గుడ్లు, పాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీనిధి రుణాల బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా (వీజూహీరా)కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ శనివారం పరిశీలించారు. అనంతరం శ్రీనిధి పథకాలపై రిసోర్స్ పార్సన్స్ (ఆర్.పి) లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనిధి పథకాల అమలు, రుణాల పంపిణీ, బకాయిల వసూళ్ల పురోగతిని అదనపు కలెక్టర్ సమీక్షించారు. ముఖ్యంగా నిధుల దుర్వినియోగానికి సంబంధించిన కేసులు, వసూలు కాని రుణ బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులు, ఆర్.పి లను అదనపు కలెక్టర్ ఆదేశించారు.

బకాయిల వసూళ్లకు సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న మొత్తాలను రికవరీ చేసేందుకు అధికారులు, ఆర్.పి లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. శ్రీనిధి పథకాల లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు.





## కస్తూర్బా గాంధీ పాఠశాల, మోడల్ పాఠశాలను

# ఆకస్మిక తనిఖీ

### - విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టాలి
### - అల్లాదుర్గం కోర్ట్ న్యాయమూర్తి శ్రీమతి ఏ.సుచరిత

మెదక్ /రేగోడ్ సెప్టెంబర్ 19(విజన్ ఆంధ్ర ): రేగోడు మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, మోడల్ పాఠశాలను శనివారం అల్లాదుర్గం కోర్ట్ న్యాయమూర్తి శ్రీమతి ఏ సుచరిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థినిలు,విద్యార్థులకు చక్కగా చూసుకోవాలని,విద్యార్థినిలకు హాస్టల్లో భోజనం నాణ్యతగా పెట్టాలని, వారి చదువులపై కూడా టీచర్లు శ్రద్ధ చూపి అత్యధిక మార్కులు తెచ్చే విధంగా చూడాలని తెలిపారు.హాస్టల్లో వంటశాల, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. జడ్జి వెంట సూపరింటెంట్ నాగరాజు, ఎస్సై పోచయ్య, ఏ.ఎస్సై శంకర్ ఉన్నారు.

## ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.మధుసూదన్ నాయక్.

మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. మధుసూదన్ నాయక్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి, పాఠశాలలో వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, పారిశుధ్యం, వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని పాఠశాల అధికారులను ఆదేశించారు.అనంతరం పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన అదనపు కలెక్టర్, ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షలకు ముందునుంచే ప్రణాళికతో చదువుతూ సిద్ధం కావాలని, చదువుపై ఏకాగ్రత పెంచుకుని కష్టపడి చదివి లక్ష్యాలను సాధించాలని సూచించారు.పాఠశాలలో పారిశుధ్యం, మౌలిక వసతులు, విద్యా కార్యక్రమాలపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టి విద్యార్థుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి (ఎం.ఈ.ఓ), పాఠశాల ప్రధానోపాధ్యాయులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.





అనంతరం బేసిక్ ప్రాక్టీస్ పై న్యాల్ ఆవరణ ను పరిశీలించారు.పాఠశాల లో పరిశుభ్రత, ఆరోగ్య కర వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల హెడ్ మాస్టర్ ను ఆయన ఆదేశించారు

## గణేష్ భవన్ లో ప్రతిష్టించిన మట్టి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కలెక్టర్

మహబూబ్‌నగర్ : వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీలు అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు. శనివారం తెలంగాణ చౌరస్తా సమీపంలోని శ్రీ గణేష్ భవన్‌లో మహబూబ్‌నగర్ జిల్లా గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన మట్టి గణపతి విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం అభినందనీయమన్నారు. మట్టి గణపతిని ఏర్పాటు చేయడం ద్వారా గణేష్ ఉత్సవ సమితి ప్రజలకు మంచి సందేశాన్ని అందించిందని, ఇది ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

వినాయక విగ్రహాల నిమజ్జనానికి జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. 5 అడుగుల లోపు విగ్రహాల నిమజ్జనానికి మహబూబ్‌నగర్ నగర పాలక సంస్థ పరిధిలో మూడు కృత్రిమ బేబీ కుంటలను ఏర్పాటు చేసి ఇప్పటికే అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. అప్పన్నపల్లి సమీపంలో మయూరి పార్క్



ఎదురుగా గంగోస్కుంట వద్ద రెండు, పంచవటి పాఠశాల సమీపంలో పార్క్ వద్ద ఒక కృత్రిమ బేబీ కుంటను ఏర్పాటు చేసినట్లు వివరించారు. పెద్ద గణపతి విగ్రహాల నిమజ్జనానికి కూడా అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు గణేష్ ఉత్సవ సమితి సభ్యులతో చర్చించినట్లు చెప్పారు. బీచుపల్లి వద్ద నిమజ్జనానికి అవసరమైన నీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గద్వాల జిల్లా కలెక్టర్‌తో కూడా మాట్లాడి అవసరమైన ఏర్పాట్లను సమన్వయం చేస్తున్నామని పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, నిమజ్జన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రజలు, ఉత్సవ కమిటీలు, అధికారులు పరస్పరం సమన్వయంతో వ్యవహరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు.

ప్రజల సహకారంతోనే గణేష్ ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. నిమజ్జన సమయంలోనూ ప్రజలు అధికారులకు సహకరిస్తూ జిల్లా యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత తహసీల్దార్లతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. భవిష్యత్‌లోనూ ప్రజలు, ఉత్సవ కమిటీలు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గణేష్ ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి, కార్యదర్శి ఎం.బాలయ్య, సహాయ కార్యదర్శి లక్ష్మణ్, వి.హెచ్.పి. నగర అధ్యక్షుడు రెబ్బ విఘ్నేష్, సభ్యులు చేపల హనుమంతు, రాములు, మాల్యాద్రి, కార్పొరేటర్లు ప్రవీణ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివారు వెంకటాపూర్ 113 ఎకరాలు

## - గ్రామస్తుల ఆందోళన
## - మూడో రోజు కొనసాగిన సర్వే

సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 19:- భూముల వ్యవహారంలో కీలక పరిణామం వెంకటాపూర్ గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 41, 85, 88, 100 లో గల 113 ఎకరాల భూమిని సర్వే నెంబర్ 325 లో కలిపారని ఆరోపిస్తూ గ్రామస్తులు శనివారం ఆందోళన చేపట్టారు. మరో వైపు రెవెన్యూ శాఖ అధికారులు సర్వే లో భాగంగా మూడో రోజు సర్వే నెంబర్ 325 లో గల పాండు రంగ చెరువు, కాలువలు, గుట్టల విస్తీర్ణం కొలిచారు. చెరువు కాలువల విస్తీర్ణం పోగా మిగిలిన భూమిలో సాగు చేస్తున్న రైతులకు నోటీసులు జారీ ప్రక్రియ శనివారం ప్రారంభ మైంది. రోజు కు 50 మంది చొప్పున ఈ నెల 20వ తేది వరకు రైతులకు నోటీసులు జారీ చేయనున్నట్లు సమాచారం. ఈ నెల 21 వ తేది నుంచి సర్వే నెంబర్ 325 లో సబ్ డివిజన్ సర్వే చేపట్టనున్నట్లు తెలుస్తోంది. వెంకటాపూర్ గ్రామానికి చెందిన సర్వే నెంబర్ 41, 85, 88, 100 లో గల 113 ఎకరాల భూమిని గత ప్రభుత్వ హయంలో ఎర్రవెల్లి గ్రామ సర్వే నెంబర్ 325 లో కలిపారని ఆరోపిస్తూ శివారు వెంకటాపూర్ గ్రామ రైతులు ఆందోళన చేపట్టారు. సర్వే నెంబర్ 325 లో ఉన్న 388 ఎకరాల భూమిలో 113 ఎకరాలు శివారు వెంకటాపూర్ గ్రామానికి చెంది నదిగా మిగిలిన భూమి ఎర్రవెల్లి గ్రామానికి చెందినది గా చెబుతున్నారు.

పాండు రంగ చెరువు 55 ఎకరాల విస్తీర్ణంలో పాండురంగ చెరువు



నిర్మించినట్లు అధికారులు సూచించారు .కాలువలు, గుట్టల విస్తీర్ణం పోగా సర్వే నెంబర్ 325 లో ప్రాథమిక సమాచారం మేరకు 2 వందల మంది రైతులు కాస్తులో ఉన్నట్లు అందిన సమాచారం రాజకీయంగా మాజీ సీఎం కేసీఆర్ కు సంబంధించిన ఎర్రవెల్లి ఫాం హౌస్ వ్యవహారం చర్చ జరుగుతున్నది.



# జాతీయ స్వచ్ఛంద రక్తదాన అవగాహన ర్యాలీ

## - పాల్గొన్న జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్

మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 19 విజన్ ఆంధ్ర శనివారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి జాతీయ స్వచ్ఛంద రక్తదానం సంబంధించిన కార్యక్రమముల కోసం అవగాహన ర్యాలీని ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్. ఈ ర్యాలీలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ అశోక్ కుమార్ డాక్టర్ సుధాకర్ నాయక్ డాక్టర్ శ్రీధర్ వైద్యులు వైద్య సిబ్బంది రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు సికిల్స్ తలసీమియా స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఎన్జీవోలు ఆరోగ్య ఆశా కార్యకర్తలు నర్సింగ్ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు కార్యక్రమాలు చేపట్టుతున్నట్టు ఇందులో భాగంగా రక్తదానం ప్రాముఖ్యత గురించి తెలియజేయడం మానవత్వం అని, ఒక చుక్క రక్త దానం చేయండి ప్రాణాలను కాపాడండి అనే నినాదంతో గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 1వ తేదీన రక్తదాన వైద్య శిబిరాలు జిల్లాలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేసినారు ముఖ్యంగా రక్తము యొక్క అవసరము చాలా అవసరము గర్భవతులు బాలింతలు సికిల్ సెల్ కలిసి మీ క్రిటికల్ కేర్ రోగులు అందరికీ చాలా అవసరం కాబట్టి ప్రజలు సచ్చేంతంగా రక్తదానంలో పాల్గొని తమ వంతు కర్తవ్యమన్ని చేయాలని కోరినారు జిల్లాలోని ఆరోగ్య సిబ్బంది అవగాహన కలిగించాలని ఆదేశించారు ఈ అవగాహన ర్యాలీలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ రషీద్ అల్లాడి శ్రీనివాస్ నాందేవ్ పుట్ట సత్తయ్య వెంకటేశ్వర్లు వైద్యులు డాక్టర్ రమ్య డాక్టర్ అమన్ రెడ్ క్రాస్ శ్రీ మహేందర్ వారి సిబ్బంది తలసీమియా అధ్యక్షులు శ్రీనివాస్ వారి సిబ్బంది నర్సింగ్ అధికారులు ఐసిటీసీ సిబ్బంది దిశా సిబ్బంది ఎన్జీవోలు పాల్గొన్నారు

# అనాథ వృద్ధ మహిళకు ఆశ్రమంలో ఆశ్రయం

సంగారెడ్డి, డెస్క్ విజన్ ఆంధ్ర : సెప్టెంబర్ 19 : పటాన్‌చెరు మండల పరిషత్ దుకాణ సముదాయం సమీపంలో అనాథగా ఉన్న వృద్ధ మహిళకు జిల్లా మహిళా, శిశు, వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులు తక్షణమే స్పందించి ఆశ్రయం కల్పించారు. పటాన్‌చెరు మండల పరిషత్ దుకాణ సముదాయం పక్కన గుర్తుతెలియని వ్యక్తులు సుమారు నాలుగు రోజుల క్రితం వృద్ధ మహిళను వదిలి వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. అప్పటి నుంచి ఆమె అక్కడే ఉండటంతో పరిసర ప్రాంతాల వారు మానవతా దృక్పథంతో ఆమెకు భోజనం అందిస్తూ వచ్చారు. ఈ విషయాన్ని స్థానికులు జిల్లా మహిళా, శిశు, వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆమె, వృద్ధ మహిళకు సురక్షితమైన ఆశ్రయం కల్పించాలని జిల్లా ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్ కు ఆదేశించారు.

జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి తన సిబ్బందితో కలిసి వృద్ధ మహిళ ఉన్న ప్రదేశానికి చేరుకుని ఆమెకు భోజనం అందించారు. అనంతరం అవసరమైన దుస్తులు అందించి,



ఆమెను అమీన్‌పూర్‌లోని మహిమ మినిస్ట్రీస్ వృద్ధుల ఆశ్రమానికి సురక్షితంగా తరలించి ఆశ్రయం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనాథలు, నిరాశ్రయులు, వృద్ధులు, మహిళలు తదితరుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, ఎవరైనా నిరాశ్రయులుగా కనిపిస్తే సంబంధిత సంక్షేమ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీణ, ప్రమీల, జబ్బర్, అల్తాఫ్ తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రహ్మోస్ క్షిపణి ప్రాజెక్ట్ దేవరకద్ర నియోజకవర్గానికి రావడం ఈ ప్రాంత అభివృద్ధికి కీలక మలుపు

మహబూబ్‌నగర్ : బ్రహ్మోస్ క్షిపణి ప్రాజెక్ట్ దేవరకద్ర నియోజకవర్గానికి రావడం ఈ ప్రాంత అభివృద్ధికి కీలక మలుపు కానుందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. ప్రాజెక్ట్ ఏర్పాటుతో పారిశ్రామిక అభివృద్ధితో పాటు స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. భూములు కోల్పోతున్న రైతుల కుటుంబాలకు, ముఖ్యంగా స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. భూసేకరణకు సంబంధించి రైతులకు ఎకరాకు రూ.20 లక్షల వరకు పరిహారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు

శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో బసవాయిపల్లి, చౌదర్పల్లి, జినుగురాళ్ల గ్రామాల రైతులతో భూసేకరణ నెగోషియేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులు రైతులతో మాట్లాడి పరిహారంపై వారి అభిప్రాయాలు, భూములకు వారు ఆశిస్తున్న ధర, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, సమస్యలు, సందేహాలు, సూచనలు తెలుసుకున్నారు.

రైతులు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన బ్రహ్మోస్ ప్రాజెక్ట్ తమ ప్రాంతానికి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ ఏర్పాటుతో స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. భూములు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నామని, అయితే తమకు న్యాయమైన పరిహారం అందించాలని కోరారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమి పరిహారంతో పాటు భూముల్లో ఉన్న బోర్లు, చెట్లు, షెడ్లు, కాంపౌండ్ గోడలు, ఇతర నిర్మాణాలను సంబంధిత అధికారులు సర్వే చేసి, అంచనా ప్రకారం నిబంధనల మేరకు అదనపు పరిహారం అందిస్తారని తెలిపారు. బ్రహ్మోస్ ప్రాజెక్ట్ ఏర్పాటుతో దేవరకద్ర నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో పాటు స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మార్కెట్ విలువకు అదనంగా పరిహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. రైతుల అభ్యంతరాలు, సూచనలను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని తెలిపారు. ఇప్పటికే 75 శాతం మంది రైతులు సమ్మతి తెలిపారని అన్నారు

ప్రభుత్వం ప్రతిపాదించిన పరిహారం, భూసేకరణ చట్టం ప్రకారం లభించే పరిహారం, ఇతర ప్రాంతాల్లో అమలైన పరిహారాలను పరిశీలించి రైతులు నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. న్యాయపరమైన ప్రక్రియకు వెళితే ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉన్నందున, అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని భూసేకరణ ప్రక్రియకు సహకరించాలని కోరారు.

బ్రహ్మోస్ ప్రాజెక్ట్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధితో పాటు స్థానికంగా ఉద్యోగ, ఉపాధి, విద్యా అవకాశాలు మెరుగుపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. భూసేకరణ ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు రైతుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు.

ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, ఆర్.డీ.ఓ. నవీన్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు, గ్రామ సర్పంచులు, రైతులు, గ్రామస్తులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గంజాయిపై ఉక్కుపాదం

**-సాగు చేస్తే సంక్షేమ పథకాలు నిలిపివేతకు సిఫార్సు**

**- గుండాల గోండు గూడలో 'పోలీసులు మీకోసం'..**

**200 మందికి ఉచిత వైద్య పరీక్షలు**

నార్నూర్,సెప్టెంబర్ 19(విజన్ ఆంధ్ర ): గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కోరారు. నార్నూర్ మండలం గుండాల గోండు గూడలో శనివారం నిర్వహించిన 'పోలీసులు మీకోసం' కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామస్థులతో మాట్లాడారు. గంజాయి సాగు, మాదకద్రవ్యాల విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. 'గంజాయిపై యుద్ధం చేయాలి.. మార్పుతోనే దానిని దూరం చేయగలం' అని పేర్కొన్నారు.గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించిన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిపివేసేలా సంబంధిత శాఖలకు సిఫార్సు చేస్తామని ఎస్పీ తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థులకు 50 పుస్తకాలు, పెన్నులు అందజేశారు.



ఫ్లోరైడ్ సమస్యకు ఆర్వో ప్లాంట్

ఫ్లోరైడ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న గుండాల గోండు గూడకు త్వరలో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. ప్లాంట్‌ను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సక్రమంగా నిర్వహించాలని సూచించారు. నకిలీ బాబాలు, మంత్రాలు, తంత్రాలను నమ్మకుండా అనారోగ్య సమస్యలకు ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేటు వైద్యులను సంప్రదించాలని తెలిపారు. జొన్న వంటి చిరుధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవాలని, రక్తహీనత ఉన్న వారు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

ఆరు విభాగాల్లో వైద్య సేవలు...'పోలీసులు మీకోసం' కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆదిలాబాద్‌కు చెందిన ప్రైవేటు వైద్యుల బృందం జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, గైనకాలజీ, ఆప్తమాలజీ, డెంటల్, పీడియాట్రిక్ విభాగాల్లో సుమారు 200 మందికి పరీక్షలు నిర్వహించింది. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం యువతకు వాలీబాల్, క్రికెట్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే,నార్నూర్ సీఐ అంజమ్మ, ఎస్సై శ్రీ సాయి, గాదిగూడ ఎస్సై రమ్య, వైద్యులు అశోక్, రమా అశోక్, గోపాల్, తౌఫిక్, వంశీ, చంద్రకాంత్, సర్పంచ్ రాథోడ్ నరేష్, పటేల్ కుడ్రా మాల్కో, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు,మహిళలు,యువత,గ్రామస్థులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా నూతన కమిటీ ప్రకటించిన బిజెపి గిరిజన మోర్చా



మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 19 విజన్ ఆంధ్ర బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి , జిల్లా బీజేపీ అధ్యక్షులు నాగునూరి వెంకటేష్ గౌడ్ సమక్షంలో బీజేపీ గిరిజన మోర్చా మంచిర్యాల జిల్లా నూతన కార్యవర్గ కమిటీతో పాటు మండల అధ్యక్షుల కమిటీని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అదే ప్రేమ్‌సింగ్ మాట్లాడుతూ, గిరిజనుల సమస్యల పరిష్కారం, విద్య, ఉపాధి, భూమి, తాగునీరు, సంక్షేమం, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. నూతన కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామస్థాయిలో గిరిజన మోర్చాను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.పదవి కాదు బాధ్యతే ముఖ్యమని భావించి గిరిజనుల కోసం పనిచేస్తాం అని అన్నారు. నూతన కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు ఎల్‌వోసీ లను అందజేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

తెలకపల్లి, సెప్టెంబర్ 19( విజన్ ఆంధ్ర) నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి చేతుల మీదుగా ఎల్‌వోసీ లెటర్లను అందజేశారు. తెలకపల్లి మండల కేంద్రానికి చెందిన తుపాకుల బాలు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అతని ఆసుపత్రి వైద్య ఖర్చుల కోసం రూ. ఒక లక్ష 50వేల విలువైన ఎల్‌వోసీ పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా మరో బాధితురాలు తుమ్ము లలిత అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం రూ. రెండు లక్షల 50 వేల విలువైన ఎల్‌వోసీని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, కాంగ్రెస్ నాయకులు బలుసు సతీష్, కొమ్ము అనిల్, రెడ్డపాకుల బాబు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ను కరువు జిల్లాగా ప్రకటించాలి

**- కరువు పరిస్థితులపై సమగ్ర సర్వే నిర్వహించి రైతులకు తక్షణ సహాయ చర్యలు చేపట్టాలి**

**- ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో జేసీ రాములు కు వినతిపత్రం**

మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 19 విజన్ ఆంధ్ర ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, రైతులను ఆదుకునేందుకు తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు--కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జెసి రాములు కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఇా.లాల్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ రంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోందన్నారు. వర్షాభావం, సాగునీటి కొరత, పంటల సాగుకు పెరుగుతున్న పెట్టుబడి వ్యయం వంటి సమస్యలు రైతులపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని తెలిపారు.

రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్నప్పటికీ ప్రకృతి పరిస్థితులు అనుకూలించకపోవడంతో పెట్టుబడులు తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా పోతోందని వారు పేర్కొన్నారు. పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితులను గుర్తించాలని డిమాండ్ చేశారు.జిల్లాలోని ప్రతి మండలంలో పంటల పరిస్థితి, వర్షపాతం, సాగునీటి లభ్యత, భూగర్భజలాల స్థాయి, పంట నష్టం తదితర అంశాలపై ప్రత్యేక బృందాలతో సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు. సర్వే నివేదిక ఆధారంగా జిల్లాను కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించి, కరువు సహాయక చర్యలను వెంటనే ప్రారంభించాలని కోరారు. రైతులకు పంట నష్టపరిహారం



అందించడంతో పాటు పంట రుణాలపై తగిన ఉపశమన చర్యలు చేపట్టాలని, బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థల నుంచి రైతులపై ఒత్తిడి లేకుండా చూడాలని, పంటలు సాగు చేయలేని పరిస్థితుల్లో ఉన్న రైతులకు ప్రత్యామ్నాయంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పశువులకు అవసరమైన పశుగ్రాసం, తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. ఎండిపోయిన చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్‌లు తదితర నీటి వనరులను పునరుద్ధరించేందుకు అత్యవసర చర్యలు చేపట్టాలని సూచించారు.రైతుల వాస్తవ సమస్యలను కేవలం అధికారిక నివేదికలకే పరిమితం చేయకుండా గ్రామస్థాయిలో ప్రజలతో, రైతు సంఘాలతో చర్చించి పరిస్థితిని అంచనా వేయాలని కోరారు. కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు అవసరమైన ఆర్థిక, వ్యవసాయ, ఉపాధి మరియు తాగునీటి సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. రైతాంగం ఎదుర్కొంటున్న కరువు సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని. రైతులు, వ్యవసాయ కూలీల ప్రయోజనాలను కాపాడేందుకు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు.

ఈ కార్యక్రమం ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దొండ ప్రభాకర్, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా నాయకులు తిరుపతి రెడ్డి, అరుణదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లన్న, నాయకులు పిట్టల తిరుపతి,కిష్టన్న, రమేష్, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు సోహెల్ షా కు సన్మానం



జన్నారం, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : ఎన్ ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు సోహెల్‌షాను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఇటీవల నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా( ఎన్ ఎస్ యుఐ) మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా, ఎన్నికైన జన్నారం మండలంలోని పోనకల్ గ్రామా నికి చెందిన సోహెల్ షాను శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి విభాగంలో సోహెల్ షా చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం ఆయనను జిల్లా అధ్యక్షునిగా నియమించడం అభి నందించాల్సిన విషయమని ఖానాపూర్ నియోజ కవర్గ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ సహకారంతో భవిష్యత్తులో సోహెల్ షా మరిన్ని పదవులు పొం ది పార్టీకి మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ సయ్యద్ ఫ సీఉల్లా, ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు ఎండి రియాజుద్దీన్, పొన్కల్ వార్డు సభ్యుడు మో సిన్ షా ఖాన్, ఎమ్ఏ రజాక్, నిర్మల్ జిల్లా యువ జన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎండి అజ్మత్ ఖాన్ గంగన్న యాదవ్, నర్సింగరావు, రాజేష్, ఎండి శం షోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులు సమాజసేవలో ముందు
## ఆర్పీ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ బొద్దుల రాజేంద్రప్రసాద్

నిజామాబాద్ సెప్టెంబర్19:( విజన్ ఆంధ్ర) : గణేష్ నవరాత్రులలో మండళ్ళ నిర్వాహకులు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తూ అభినందనలు అందుకుంటున్నారు..వినాయకుడికి నిత్య పూజలు నిర్వహిస్తూనే రక్తదాన శిబిరాలు కూడా ఏర్పాటు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు..నిజామాబాదు నగరంలోని చంద్రశేఖర్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీ సిద్ది వినాయక గణేష్ మండలి వద్ద శనివారం నిర్వాహకులు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి అనూహ్య స్పందన లభించింది..ఈ సందర్భంగా
వంద మందికి పైగా రక్తదానం చేశారు..రక్తదాతలకు ప్రముఖ పల్మనాలజీ వైద్యులు, ఆర్పీ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ బొద్దుల రాజేంద్రప్రసాద్ సర్టిఫికెట్లు,జ్ఞాపికలు అందజేశారు..అనంతరం డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు..రక్తదాతలు




ప్రాణదాతలని ఆయన కొనియాడారు..ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలన్నారు..ఈ కార్యక్రమంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ వనిత,దంత వైద్యులు జమాల్పూర్ రాజశేఖర్, ఆర్పీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చింతల గంగాదాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మెరుగు నాగరాజు,సిద్ది వినాయక గణేష్ మండలి నిర్వాహకులు లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు

# జేఎన్‌టీయూహెచ్ సుల్తాన్‌పూర్‌లో వైభవంగా వినాయక నిమజ్జనం

**-కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. విశ్వనాధ రాజు**

చౌటకూర్ సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర):- జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ చౌటకూర్ మండలంలోని సుల్తాన్‌పూర్‌లో వినాయక నిమజ్జనం వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. విశ్వనాధ రాజు, వైస్ ప్రిన్సిపాల్, బోధన మరియు బోధనేతర సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.వినాయక చవితి సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ప్రతిష్ఠించిన శ్రీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు మరియు హారతులు నిర్వహించారు. అనంతరం వినాయకుని విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా నిమజ్జన ప్రదేశానికి తరలించారు. విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది భక్తి గీతాలు, నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.విద్యార్థులు ఆనందోత్సాహాలతో నృత్యాలు చేస్తూ, డప్పు వాయిద్యాల నడుమ గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. కళాశాల ప్రాంగణమంతా "గణపతి బప్పా మోరియా" నినాదాలతో మార్మోగింది. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో నిమజ్జన వేడుక సందడిగా సాగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, వినాయక చవితి వేడుకలు విద్యార్థుల్లో ఐక్యత, సోదరభావం, సాంస్కృతిక విలువలు మరియు ఆధ్యాత్మిక భావనలను పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు పండుగల విశిష్టతను తెలుసుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన వైస్ ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. ప్రశాంతమైన మరియు భక్తిపూర్వక వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమంలో కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదిగల హక్కుల సాధనే ధ్యేయం

## అక్టోబర్ 2న కలెక్టరేట్ ముట్టడికి మాదిగ మహిళా సమాఖ్య పిలుపు !

నిజామాబాద్ సెప్టెంబర్19:( విజన్ ఆంధ్ర) : పోరాటాల పునాదులపైనే మాదిగల ఎదుగుదల ఆధారపడి ఉందని, మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పి) విజయం సాధించడమే మన తక్షణ లక్ష్యమని మాదిగ మహిళా సమాఖ్య జాతీయ అధ్యక్షురాలు నంబూరి తబిత మాదిగ పిలుపునిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మార్గదర్శకత్వంలో, ఆయన ఆశయాలకు అనుగుణంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి ప్రత్యేక మహిళా సన్నాహక సమావేశం శనివారం నగరంలోని సందీప్ గార్డెన్‌లో అత్యంత వైభవంగా నిర్వహించబడింది. జిల్లాలో నూతన మహిళా సంఘాలు, మహాజన మహిళా సంఘాల నిర్మాణం మరియు అక్టోబర్ 2న తలపెట్టిన మద్యపాన నిషేధ నిరసన కార్యక్రమమే ప్రధాన అజెండాగా ఈ సమావేశం కొనసాగింది.

సభ ప్రారంభం – ముఖ్య అతిథుల రాక

రెండు రాష్ట్రాల జిల్లాల పర్యటన పూర్తి చేసుకుని నిజామాబాద్ జిల్లాకు విచ్చేసిన ఈ సమావేశానికి మాదిగ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంటూ పద్మా మాదిగ సభాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎంఎస్ జాతీయ అధ్యక్షురాలు నంబూరి తబిత మాదిగ, ఎంఎంఎస్ మహాజన మహిళా మండలి జాతీయ అధ్యక్షులు లతా మాదిగ, ఎంఎంఎస్ మాదిగ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు పెద్ద గీతా మాదిగ, జాతీయ అధికార ప్రతినిధులు మనేమ్మ, కరుణా మాదిగ, కోర్ కమిటీ సభ్యులు సత్యక్క, యమున తదితరులు హాజరయ్యారు.

చారిత్రక పోరాటాలు – వర్గీకరణ సాధన

ఎన్నో ఉద్యమాలు చేసి, జైలు జీవితాలు గడిపి, పోలీసుల లాఠీ దెబ్బలు తింటూ సుదీర్ఘ పోరాటాల ద్వారానే తాము ఈ స్థాయికి ఎదిగామని నాయకులు స్పష్టం చేశారు. అట్టడుగున ఉన్న మాదిగ జాతిని సమున్నతంగా నిలబెట్టేందుకు మంద కృష్ణ మాదిగ చేసిన త్యాగాలు మరువలేనివని కొనియాడారు. పద్మశ్రీ అవార్డు అందుకోవడంతో పాటు, మాదిగల ఎస్సీ వర్గీకరణ (ఏబీసీడీ) సాధించి మాదిగ జాతికి



దేశవ్యాప్తంగా ఉన్నత గుర్తింపు తెచ్చిన ఘనత మంద కృష్ణ మాదిగకే దక్కుతుందని, ఆయన అడుగుజాడల్లోనే అందరం ముందుకు సాగాలని ఉద్ఘాటించారు.

అక్టోబర్ 2న కలెక్టరేట్ ఎదుట మద్యపాన నిషేధ నిరసన

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు, గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2వ తారీఖున నిజామాబాద్ కలెక్టరేట్ ముందర భారీ నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు ప్రకటించారు. సమాజంలో కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తున్న మద్యపానాన్ని పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేస్తూ జిల్లా మహిళా లోకం కదం తొక్కాలని, ఈ నిరసనను విజయవంతం చేయడానికి ప్రతి మహిళా నాయకురాలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

మహిళలే ఎంఎస్‌పికి పట్టుకొమ్మలు – అధికార దిశగా అడుగులు

సమాజంలో ఏ మూలన ఆడబిడ్డకు అన్యాయం జరిగినా ప్రాంతీయ భేదాలు లేకుండా ముందుండి పోరాడేది మన సమాఖ్యే అని తెలిపారు. ఇకపై ఇతర పార్టీల జెండాలు మోయాల్సిన అవసరం లేదని, మన మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పి) జెండాను భుజానెత్తుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో ఎంఎస్‌పి పార్టీకి మహిళా సమాఖ్యే ప్రధాన పట్టుకొమ్మగా నిలవాలని, మహిళలు కేవలం కార్యకర్తలుగా మిగిలిపోకుండా రాజకీయ నాయకులుగా ఎదిగి అధికార దిశగా అడుగులు వేయాలని దిశానిర్దేశం చేశారు.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నూతన కమిటీల నియామకాలు:

సమావేశంలో భాగంగా ఉమ్మడి జిల్లాలో మహిళా శక్తిని మరింత పటిష్టం చేసేందుకు నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాదిగ మహిళా సమైక్య అధ్యక్షురాలిగా: పద్మ

నిజామాబాద్ జిల్లా ఎంఎస్‌పి (మీఫ్రా) ఇంచార్జ్‌గా: సుధాని

జిల్లా అధ్యక్షురాలిగా: లావణ్య

ప్రధాన కార్యదర్శిగా: సౌజన్య

అధికార ప్రతినిధిగా: శ్యామల

ఉపాధ్యక్షులు మరియు కార్యదర్శులుగా: పుష్పలీల, యశోద, మహేశ్వరి తదితరులు మాదిగ మహిళా సమైక్య కమిటీకి ఎన్నికయ్యారు. పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు:

ఈ సన్నాహక సమావేశంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ఎంఎంఎస్, ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, పురుష కార్యకర్తలు మరియు యువకులు ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రెండు బలమైన కమిటీలు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా చురుగ్గా పనిచేస్తూ, అక్టోబర్ 2న తలపెట్టిన ఉద్యమాన్ని విజయవంతం చేయాలని వారు సంకల్పించారు. సమావేశం చివరిలో కార్యకర్తల ఉత్సాహపూరిత "జై మాదిగ, జై జై మందకృష్ణ మాదిగ" నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగింది.

## సూర్య నగర్ లో గణపయ్యకు మహిళల కుంకుమ పూజలు

మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19,(విజన్ ఆంధ్ర ) మంచిర్యాల పట్టణంలోని సూర్య నగర్ రోడ్ నెంబర్ 15 లో సూర్య నగర్ గణేష్ మండలి వద్ద గణపయ్యకు మహిళలు కుంకుమ పూజలు చేశారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున వచ్చి కుంకుమ పూజతో పాటు గణపయ్యకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఏటా గణపతి నవరాత్రుల్లో సూర్య నగర్ గణేష్ మండలి వద్ద ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుంటారు. సూర్య నగర్ రోడ్ నెంబర్ 15 లోని స్థానికులు గణపయ్యకు తీరక నైవేద్యాలు సమర్పిస్తూ స్వామి ఆశీస్సులు పొందుతుంటారు. కార్యక్రమంలో సూర్య నగర్ గణేష్ మండలి నిర్వాహకులు సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పురుగుల మందుతాగి పోస్టుమాన్ జాదవ్ అనిల్ మృతి



నేరడిగొండ సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర ) ప్రతినిధి : నేరడిగొండ మండలంలోని సావర్గం గ్రామానికి చెందిన జాదవ్ అనిల్ (32) సం " కులం ‌: లంబాడా నేరడిగొండ మండల కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ పోస్టుమాన్ కొరటికల్ బి విధులు నిరవర్తిస్తున్నారు. ఎలక్ట్రానిక్ ఫైనాన్స్ లోన్ తీసుకున్నారు ప్రతి నెలలు 20.000 రూపాయలు జువీ× రూపం తో కట్టుతుండేవారు. అలాగే వాస్తు ఫైనాన్స్ ద్వారా 5.00.000 రూపాయలు లోన్ తీసుకోని ప్రతి నెలలు జువీ× రూపంలో 15000 చెలించేవారు. అకౌంట్ ఫ్రీజ్ కావడంతో గత నెల జువీ× ఈ నెలలో కట్టకపోవడంతో ఫైనాన్స్ వారు ఇంటికి వచ్చి కట్టామని వేధింపులకు పాల్పడంతో తట్టుకోలేక మధ్యాహ్నం 12 గం. లకు పురుగుల మందు తాగినారు . అతని చికిత్స నిమతం ఆటో లో ప్రభుత్వ అసుపత్రి బోథ్ కు తీసుకోవెళ్ళారు మార్గమధ్యం లో జాదవ్ అనిల్ మృతి చెందినట్టు వైదులు నిర్ధారణహించారు. అనిల్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబం సభ్యుల మేరకు కేసు నమోదు చేసినట్లు నేరడిగొండ ఎసై ఇమ్రాన్ ఖాన్ తెలిపారు

# పదవి బాధ్యత కి కష్టపడి పని చేయాలి

**- బోథ్ మండలంలోని 21 గ్రామాలకు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుల నియామకం**


**- బోథ్ మండల కాంగ్రెస్ కమిటీ ప్రకటించిన అధ్యక్షులు మేరుగు భోజన్న**



ఆదిలాబాద్ డెస్క్,సెప్టెంబర్ 19 విజన్ ఆంధ్ర : కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో సంఘటన్ సృజన్ అభియాన్"లో భాగంగా బోథ్ మండలంలోని 21 గ్రామాలకు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులను నియమించినట్లు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేరుగు భోజన్న తెలిపారు. ఈ సందర్భంగా మెరుగు భోజన్న మాట్లాడుతూ ౹ాజజ, ఐజజ నాయకత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టిన ఈ నియామకాల ద్వారా గ్రామస్థాయిలో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నూతన అధ్యక్షులు కార్యకర్తలను సమన్వయం చేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు గ్రామస్థాయి కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక. ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసి కాంగ్రెస్‌ను ప్రజలకు మరింత చేరువ చేయడమే మా లక్ష్యం. నూతన అధ్యక్షులు బాధ్యతాయుతంగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి అని అన్నారు నూతనంగా నియమితులైన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులకు ఆయన అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గోర్ల రాజు యాదవ్,టీ పి సిసి సెల్ ఉపాధ్యక్షులు కుర్మే మహేందర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ జిల్లా అధ్యక్షులు అంజయ్య, మండల అధికార ప్రతినిధి అచ్యుత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కొసర్, ప్రధాన కార్యదర్శి అబూద్, ఉమేష్ జాదవ్, తాజా మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, మాజీ బ్లాక్ అధ్యక్షులు మేరుగు నరసింహదాస్, సొసైటీ డైరెక్టర్ చాట్ల ఉమేష్, మాజీ ఎంపీటీసీ షేక్ తదితరులతో పాటు కాంగ్రెస్ నాయకులు బొజ్జ సాయన్న, అలీం, జగన్, అబ్రార్, అమీరోదిన్ పాల్గొన్నారు

# కామ్రేడ్ కోట బక్కయ్య మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**-- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**



మునగాల, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : సీపీఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ కోట బక్కయ్య మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. మునగాల మండలం నర్సింహులగూడెం గ్రామానికి చెందిన కెవీపీఎస్ జిల్లా నాయకులు కోట గోపి తండ్రి కోట బక్కయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం నిర్వహించిన దశదిన కార్యక్రమానికి జాన్ వెస్లీ హాజరై బక్కయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ.. నర్సింహులగూడెం గ్రామంలో సీపీఎం పార్టీ బలోపేతానికి కోట బక్కయ్య చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, అమరవీరుల పోరాట స్ఫూర్తితో జీవించిన బక్కయ్య తన కుమారుడు కోట గోపిని పేద ప్రజల కోసం పనిచేసే ఉద్యమాల్లోకి ప్రోత్సహించారని కొనియాడారు. బక్కయ్య ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, కెవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సైల్కుల్, సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, సర్పంచ్ కుంచం ఇందిరా నర్సయ్య, పార్టీ నాయకులు ములకలపల్లి రాములు, మెదరమెట్ల వెంకటేశ్వరరావు, నెమ్మది వెంకటేశ్వర్లు, ఉయ్యాల నర్సయ్య, జూలకంటి కొండారెడ్డి, విజయలక్ష్మి, సీతారాములు, అబ్రహం, మండవ వెంకటాద్రి, స్టాలిన్, పిచ్చయ్య, రామకృష్ణారెడ్డి, వీరబోయిన వెంకన్న, సైదాతో పాటు పలువురు ప్రజా సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# డిచ్‌పల్లి, ధర్పల్లి మండలాల్లో ఎమ్మెల్యే పరామర్శలు

**- పలు కుటుంబాలను పరామర్శించి భరోసా కల్పించిన ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి**

నిజామాబాద్ సెప్టెంబర్19:( విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ధర్పల్లి మండలం రామడుగు గ్రామంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కీ ॥ శే॥ కల్లెడ చిన్న గంగాధర్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం పార్టీ నాయకులు అజయ్ కు ఇటీవల మాతృవియోగం కలువగా వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

అటు అదే గ్రామానికి ఎసై విజయ్ కు ఇటీవల పితృవియోగం కలువగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ తరుపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

డిచ్ పల్లి మండలంలో పరామర్శలు

మండలంలోని కమలాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ కీ॥శే॥



యానంపల్లి రాజన్న కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రాజన్న చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి.. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

అనంతరం మెంట్రాజ్ పల్లి లో పర్యటించిన ఎమ్మెల్యే ఇటీవల స్థానిక సర్పంచ్ ప్రవళిక-వినోద్ గారికి మాతృవియోగం కలుగగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అనంతరం గ్రామంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉప సర్పంచ్ సురేష్ నాన్నగారిని పరామర్శించారు.

అనంతరం అదే గ్రామానికి చెందిన గుర్రపు కిషన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రోడ్డు ప్రమాదానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయా కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.

అనంతరం ధర్మారం(బి) గ్రామంలో పర్యటించి గ్రామానికి చెందిన రావుల బ్రహ్మానందం కు ఇటీవల మాతృవియోగం కలువగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అటు అదే గ్రామానికి చెందిన కొనగం సుబ్బారావు మాతృమూర్తి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ సాయరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబర్ సింగ్, సర్పంచ్ ఫోరం రూరల్ నియోజకవర్గ అధ్యక్షులు వాసు, నాయకులు పొలసాని శ్రీనివాస్,అమృతాపూర్ గంగాధర్, రాంచందర్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ను కరువు జిల్లాగా ప్రకటించాలి

**- కరువు పరిస్థితులపై సమగ్ర సర్వే నిర్వహించి రైతులకు తక్షణ సహాయ చర్యలు చేపట్టాలిలి**

**- జాయింట్ కలెక్టర్ రాములు కు వినతిపత్రం అందజేత**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19,(విజన్ ఆంధ్ర ) : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, రైతులను ఆదుకునేందుకు తక్షణమే ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం అఖిల భారత రైతు--కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ రాములు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.లాల్ కుమార్ ట్లాడుతూ వ్యవసాయ రంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోందన్నారు. వర్షాభావం, సాగునీటి కొరత, పంటల సాగుకు పెరుగుతున్న పెట్టుబడి వ్యయం వంటి సమస్యలు రైతులపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్నాయని తెలిపారు.

రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్నప్పటికీ ప్రకృతి పరిస్థితులు అనుకూలించకపోవడంతో పెట్టుబడులు తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా పోతోందని పేర్కొన్నారు. పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితులను గుర్తించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని ప్రతి మండలంలో పంటల



పరిస్థితి, వర్షపాతం, సాగునీటి లభ్యత, భూగర్భజలాల స్థాయి, పంట నష్టం తదితర అంశాలపై ప్రత్యేక బృందాలతో సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు. సర్వే నివేదిక ఆధారంగా జిల్లాను కరువు ప్రభావిత జిల్లాగా ప్రకటించి, కరువు సహాయక చర్యలను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు.

రైతులకు పంట నష్టపరిహారం అందించడంతో పాటు పంట రుణాలపై తగిన ఉపశమన చర్యలు చేపట్టాలని, బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థల నుంచి రైతులపై ఒత్తిడి లేకుండా చూడాలని కోరారు. పంటలు సాగు చేయలేని పరిస్థితుల్లో ఉన్న రైతులకు ప్రత్యామ్నాయంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పశువులకు అవసరమైన పశుగ్రాసం, తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. ఎండిపోయిన చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లు తదితర నీటి వనరులను పునరుద్ధరించేందుకు అత్యవసర చర్యలు చేపట్టాలని సూచించారు.

రైతుల వాస్తవ సమస్యలను కేవలం అధికారిక నివేదికలకే పరిమితం చేయకుండా గ్రామస్థాయిలో ప్రజలతో, రైతు సంఘాలతో చర్చించి పరిస్థితిని అంచనా వేయాలని కోరారు. కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు అవసరమైన ఆర్థిక, వ్యవసాయ, ఉపాధి మరియు తాగునీటి సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. రైతాంగం ఎదుర్కొంటున్న కరువు సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కూలీల ప్రయోజనాలను కాపాడేందుకు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షులు దొండ ప్రభాకర్,ఇప్టు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా నాయకులు తిరుపతి రెడ్డి, అరుణదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లన్న, నాయకులు పిట్టల తిరుపతి,కిష్టన్న, రమేష్, ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను భవన్‌లో ఏర్పాటు చేసిన మహాగణపతి పూజ కార్యక్రమంలో పాల్గొన్న

**- తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**

నిజామాబాద్ సెప్టెంబర్19:( విజన్ ఆంధ్ర ) : భక్తి, శ్రద్ధలతో ఘనంగా మహాగణపతి పూజ నిర్వహించిన మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలవాలని ,పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన దిశగా ముందుకు వెళ్తున్నామని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా ఉండాలని భగవంతుని ప్రార్థించాను.

## కోదాడ నియోజకవర్గ స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు

మునగాల, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : కోదాడ నియోజకవర్గ స్థాయి ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడా పోటీలు ఈ నెల 21, 22 తేదీల్లో మునగాల జెడ్పీహెచ్ఎస్ పాఠశాల వేదికగా నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి పి.వెంకటేశ్వర్లు శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు అండర్-14, అండర్-17 బాలబాలికలకు వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. ఈ నెల 21న బాలికలకు, 22న బాలురకు పోటీలు జరగనున్నాయి. సంబంధిత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు అర్హత కలిగిన క్రీడాకారులను ఉదయం 9 గంటలకల్లా మునగాల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు తీసుకురావాలని సూచించారు. క్రీడాకారులు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులతో పాటు హాజరై పోటీల నిర్వహణకు సహకరించాలని తెలిపారు. క్రీడాకారులకు భోజన సదుపాయం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అండర్-14 విభాగంలో 01-01-2013 లేదా ఆ తర్వాత జన్మించిన వారు, అండర్-17 విభాగంలో 01-01-2010 లేదా ఆ తర్వాత జన్మించిన వారు అర్హులని తెలిపారు. కబడ్డీలో అండర్-17 బాలబాలికలకు 55 కిలోలు, అండర్-14 బాలురకు 51 కిలోలు, బాలికలకు 48 కిలోల వరకు బరువు పరిమితి ఉంటుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన క్రీడాకారులను మాత్రమే ఎంపిక చేసి పోటీలకు హాజరుపరచాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

# సమసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం

**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

భూపాలపల్లి సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర )సమసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఐడిఓసి కార్యాలయంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి డా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువును మించిన దైవం లేదని,విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల బోధన, మార్గనిర్దేశంతో ఎంతోమంది విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్‌లు, వైద్యులు, ఇంజినీర్లు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు తదితర రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని తెలిపారు. తన చిన్ననాటి విద్యాభ్యాసాన్ని గుర్తుచేసుకున్న ఎమ్మెల్యే ఘన్పూర్ ప్రభుత్వ పాఠశాలలో మాస్టర్‌గా పనిచేసిన తన గురువు గోపాల్‌రావు ఉచితంగా ట్యూషన్ చెప్పి తన విద్యాభివృద్ధికి తోడ్పడ్డారని తెలిపారు. తాను సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో 8, 9, 10 తరగతులు చదువుకున్నానని, ఈ స్థాయికి ఎదగడానికి తన గురువులు అందించిన విద్య, మార్గదర్శకత్వమే ప్రధాన కారణమని పేర్కొన్నారు.

గత పదేళ్లుగా నిలిచిపోయిన డీఎస్సీ నియామకాలను పునరుద్ధరించి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 11 వేలకుపైగా ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తూ తల్లిదండ్రులను ప్రోత్సహించాలని




సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం బోధన, ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు అల్పాహారం, విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని కోరారు.

విద్యార్థుల అభివృద్ధితో పాటు సమాజ పురోగతిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబంలో తల్లిదండ్రుల తర్వాత పిల్లలు పాఠశాలలో ఉపాధ్యాయులనే ఆదర్శంగా భావిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల్లో మంచి గుణాలు, క్రమశిక్షణ, విలువలు పెంపొందించడంతో పాటు వారి వ్యక్తిత్వ వికాసానికి ఉపాధ్యాయులు దిశానిర్దేశం చేస్తారని అన్నారు. గురువుల బోధన, మార్గదర్శకత్వంతో విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దబడటమే కాకుండా కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి చెందుతాయని తెలిపారు. తాను కూడా ఉపాధ్యాయ కుటుంబం నుంచి వచ్చినవాడినని కలెక్టర్ గుర్తుచేసుకున్నారు. తన తండ్రి రిటైర్డ్ ప్రిన్సిపల్‌గా, తల్లి రిటైర్డ్ లెక్చరర్ గా సేవలందించారని తెలిపారు. ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ ఆకాంక్షిస్తారని స్పష్టం చేశారు. మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి మహనీయులు సైతం బోధనా వృత్తిని ఎంతో గౌరవించి, ప్రేమించారని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఉపాధ్యాయులు యువతను సన్మార్గంలో నడిపిస్తూ, మెరుగైన భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఉత్తమ సేవలందిస్తున్న ఉపాధ్యాయులను శాలువా, మెమెంటోలతో సన్మానించి అభినందించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజబాబు, జిల్లా విద్యాశాఖ అధికారి లలిత, మున్సిపల్ ఛైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ ఛైర్మన్ అంబాల శ్రీనివాస్ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ మండపాల్లో సీపీ అంబర్ కిషోర్ ఝా పూజలు....

బెల్లంపల్లి సెప్టెంబర్ 19 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని వివిధ గణేష్ మండపాలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాల నిర్వాహకులతో మాట్లాడి నిమజ్జన ఏర్పాట్లపై ఆరా తీశారు. నిమజ్జనం సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం లేకుండా, భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం మండపాల నిర్వాహకులు సీపీని సన్మానించారు. కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి, రూరల్ ఇన్‌స్పెక్టర్ హనోక్, పట్టణ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల , తొర్రూరు విద్యార్థులకు డ్రెస్సుల పంపిణీ

## -ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజినీరాజశేఖర్

మహబూబాబాద్ బ్యూరో ఒవజూ19(విజన్ ఆంధ్ర ) : తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (వీరారం), తొర్రూరులో విద్యార్థులకు డ్రెస్సుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులకు స్వయంగా డ్రెస్సులు అందజేయడం జరిగింది.

నేటి విద్యార్థులే రేపటి సమాజ భవిష్యత్తు. ప్రతి విద్యార్థి చదువును తన భవిష్యత్తుకు బలమైన పునాదిగా భావించి, స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించడం జరిగింది.

ఉన్నత విద్యను అభ్యసించడం, తమకు నచ్చిన రంగంలో నైపుణ్యాలను పెంపొందించుకోవడం, మంచి ఉద్యోగం లేదా ఉపాధి అవకాశాలను సాధించడం, ఆర్థికంగా ఎదిగి కుటుంబానికి అండగా నిలవడం వంటి లక్ష్యాలతో విద్యార్థులు ముందుకు సాగాలని ప్రోత్సహించడం జరిగింది. విద్యార్థుల కలలకు అండగా నిలవడం, వారి ప్రతిభను ప్రోత్సహించడం, భవిష్యత్తులో వారు తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సహించడం ప్రజాసేవలో ఒక ముఖ్యమైన బాధ్యతగా భావిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగించడం



జరుగుతోంది. ఈరోజు అందించే ప్రోత్సాహం... రేపటి విజయానికి తొలి అడుగు. ఈరోజు వేసే విద్యా పునాది... రేపటి ఉజ్వల భవిష్యత్తుకు బాట. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల కలలకు అండగా... వారి లక్ష్యాలకు ప్రోత్సాహంగా... వారి ఉజ్వల భవిష్యత్తు కోసం సేవా ప్రయాణం కొనసాగుతుంది అని తెలిపారు.

# తంబాల కుంట చేపల చెరువు లూటీ

## – మత్స్యకార సహకార సంఘానికి రూ.10 లక్షల నష్టం వాటిల్లిందని ఆరోపణ

నేలమర్రి, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర) :నేలమర్రి గ్రామంలోని తంబాలకుంట చెరువులో చేపల కోసం పరిసర గ్రామాలకు చెందిన పలువురు ప్రజలు పెద్దఎత్తున వేట చేపట్టి చెరువు లూటీ చేశారు. పలువురు చెరువులోకి దిగి వలలతో చేపలను పట్టడంతో పెద్ద సంఖ్యలో చేపలు తరలిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనతో చెరువులో చేపల పెంపకం చేపట్టిన మత్స్యకార సహకార సంఘానికి సుమారు రూ.10 లక్షల మేర నష్టం వాటిల్లిందని సంఘం ప్రతినిధులు ఆరోపించారు. అనుమతి లేకుండా చేపల వేటకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుని, సంఘానికి జరిగిన నష్టాన్ని పూడ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ విషయం పై మత్స్య కార్మిక సంఘం మునగాల పరగణ అధ్యక్షుడు పిట్టల శ్రీను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు

# జేఎన్‌టీయూహెచ్ సుల్తాన్‌పూర్‌లో వైభవంగా వినాయక నిమజ్జనం

## -కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. విశ్వనాధ రాజు

చౌటకూర్ సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర): జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ చౌటకూర్ మండలంలోని సుల్తాన్‌పూర్‌లో వినాయక నిమజ్జనం వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. విశ్వనాధ రాజు, వైస్ ప్రిన్సిపాల్, బోధన మరియు బోధనేతర సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.వినాయక చవితి సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ప్రతిష్ఠించిన శ్రీ విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు మరియు హారతులు నిర్వహించారు. అనంతరం వినాయకుని విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా నిమజ్జన ప్రదేశానికి తరలించారు. విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది భక్తి గీతాలు, నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు.విద్యార్థులు ఆనందోత్సాహాలతో నృత్యాలు చేస్తూ, డప్పు వాయిద్యాల నడుమ గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. కళాశాల ప్రాంగణమంతా "గణపతి బప్పా మోరియా" నినాదాలతో మార్మోగింది. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో నిమజ్జన వేడుక సందడిగా సాగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, వినాయక చవితి వేడుకలు విద్యార్థుల్లో ఐక్యత, సోదరభావం, సాంస్కృతిక విలువలు మరియు ఆధ్యాత్మిక భావనలను పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు పండుగల విశిష్టతను తెలుసుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన వైస్ ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. ప్రశాంతమైన మరియు భక్తిపూర్వక వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూపాలపల్లి పట్టణ సమగ్ర అభివృద్ధి మౌలిక వసతుల కల్పన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర ) పట్టణ సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు.

పట్టణంలో రహదారుల విస్తరణ, జంక్షన్ల అభివృద్ధి, ట్రాఫిక్ సిగ్నల్స్ పునర్వ్యవస్థీకరణ, తాగునీటి పైప్‌లైన్లు, విద్యుత్ లైన్ల తరలింపు తదితర అంశాలపై శనివారం ఐడీఓసీ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అటవీశాఖ అధికారి కిష్టా గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్, అదనపు కలెక్టర్ మున్సిపల్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, పబ్లిక్ హెల్త్, సింగరేణి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న రహదారుల విస్తరణ పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. అంబేద్కర్ జంక్షన్ నుంచి కృష్ణా కాలనీ వరకు, అంబేద్కర్ జంక్షన్ నుంచి ఓసీ-2 వరకు రహదారి విస్తరణ పనులకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**విద్యుత్ స్తంభాల తరలింపునకు అంచనాలు**

రహదారి విస్తరణ పరిధిలో ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి, వాటిని తరలించేందుకు అవసరమైన అంచనాలను వెంటనే సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సిద్ధం



చేసిన అంచనాలను మున్సిపల్ కమిషనర్‌కు అందించి తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.

విస్తరణ పనులకు అడ్డుగా ఉన్న మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, సింగరేణి, జెన్‌కోకు సంబంధించిన నీటి పైప్‌లైన్లను గుర్తించి, వాటి మార్పునకు అవసరమైన అంచనాలను తక్షణమే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డా బీఆర్ అంబేద్కర్, కృష్ణ కాలనీ రాజీవ్ సర్కిల్, ఓసి 2, హనుమాన్ జంక్షన్, బస్టాండ్, మంజూరు నగర్ కూడళ్ల అభివృద్ధికి ప్రణాళిక తయారు చేయాలని స్పష్టం చేశారు.

**-భూపాలపల్లి పట్టణాన్ని సుందరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన**

అభివృద్ధి పనుల్లో జాప్యం చేయొద్దని పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంజూరైన పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులను ప్రారంభించాలని తెలిపారు. శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల పనుల్లో జాప్యం జరగకూడదని, అవసరమైన సాంకేతిక అనుమతులు, అంచనాలు, వర్క్ స్లిప్పులు తదితర ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రభుత్వం కేటాయించిన ప్రత్యేక నిధులను సమర్థంగా వినియోగించి భూపాలపల్లి పట్టణ రూపురేఖలు మారేలా సమగ్ర అభివృద్ధి చేపట్టాలని కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.

ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూలి

ట్రాఫిక్ సిగ్నల్స్ పునర్వ్యవస్థీకరణ

రహదారుల విస్తరణకు అనుగుణంగా పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించేందుకు పోలీస్, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన అంచనాలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నిర్వహణకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అటవీ అధికారి కిష్టా గౌడ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,

కమిషనర్ ఉదయ్ కుమార్, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి, విద్యుత్తు, పీఆర్, ప్రజారోగ్య, జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ దీక్ష తీసుకున్న విద్యార్థులను బయటకు పంపించారంటూ ఆరోపణ

చౌటకూర్ సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర ): సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గణేష్ దీక్ష చేపట్టిన విద్యార్థులకు సంబంధించి వివాదం చోటుచేసుకున్నట్లు హిందూ సంఘాల నాయకులు ఆరోపించారు. పాఠశాలలో చదువుతున్న కొంతమంది విద్యార్థులు గణేష్ దీక్ష తీసుకున్న నేపథ్యంలో, వారిని పాఠశాలలోకి అనుమతించకుండా బయటకు పంపించారని వారు పేర్కొన్నారు. హిందూ సంఘాల నాయకుల వివరాల ప్రకారం.. గణేష్ దీక్షలో ఉన్న విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యే సమయంలో పాఠశాలలోని ఓ ఉపాధ్యాయురాలు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిపారు. దీక్షలో ఉన్న విద్యార్థులను పాఠశాలలోకి అనుమతించకుండా బయటకు పంపించారని ఆరోపించారు. ఈ విషయం స్థానికంగా చర్చనీయాంశంగా మారడంతో పాటు బజరంగ్‌దళ్, బీజేవైఎం నాయకుల దృష్టికి వెళ్లినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న బజరంగ్‌దళ్, బీజేవైఎం నాయకులు పాఠశాలకు చేరుకుని ఘటనకు సంబంధించిన వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులను పాఠశాల నుంచి బయటకు పంపించడానికి గల కారణాలను నాయకులు ఉపాధ్యాయులను ప్రశ్నించినట్లు తెలిపారు. విద్యార్థుల పట్ల పాఠశాలలో ఎలాంటి వివక్ష ఉండకూడదని, ఈ అంశంపై స్పష్టత ఇవ్వాలని వారు కోరినట్లు సమాచారం. ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. గణేష్ దీక్షలో ఉన్న విద్యార్థులు విద్యకు దూరం కాకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని కోరారు. విద్యార్థుల మతపరమైన విశ్వాసాలు, విద్యాభ్యాసం రెండింటినీ సమన్వయం చేసుకునేలా పాఠశాల యాజమాన్యం తగిన విధంగా వ్యవహరించాలని సూచించారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి పాఠశాల ఉపాధ్యాయుల పూర్తి వివరణ, విద్యాశాఖ అధికారుల స్పందన వెలువడాల్సి ఉంది. అధికారుల విచారణ అనంతరం అసలు ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు పల్లె ప్రభుకుమార్ గౌడ్, బజరంగ్‌దళ్ సంయోజక్ చంద్రశేఖర్, చౌటకూర్ యువజన నాయకులు, హిందూ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



### జేఎన్‌టీయూహెచ్ సుల్తాన్‌పూర్‌లో

## వైభవంగా వినాయక నిమజ్జనం

**- కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. విశ్వనాధ రాజు**

చౌటకూర్ సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర):- జేఎన్‌టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ చౌటకూర్ మండలంలోని సుల్తాన్‌పూర్‌లో వినాయక నిమజ్జనం వేడుకలు సాగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, వినాయక చవితి వేడుకలు విద్యార్థుల్లో ఐక్యత, సోదరభావం, సాంస్కృతిక విలువలు మరియు ఆధ్యాత్మిక భావనలను పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు పండుగల విశిష్టతను తెలుసుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన వైస్ ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినందించారు. ప్రశాంతమైన మరియు భక్తిపూర్వక వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా చెట్లను నరికితే చట్టరీత్యా చర్యలు

మెండోర, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : మెండోర మండలం అనుమతి లేకుండా చెట్లను నరికినందున మండలంలో కిసాన్ నగర్ గ్రామానికి చెందిన అల్లేపు భూమయ్య కు వాల్టా యాక్ట్ ప్రకారం డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్, నిజామాబాద్ ఆదేశానుసారం, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్, ఆర్మూర్ పర్యవేక్షణలో జరిమానా విధించినట్లు ఆర్మూర్ ఫారెస్ట్ రేంజ్ అధికారి అరుణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుమతి లేకుండా చెట్లను నరికితే చట్ట పరమైన చర్యలు తీసుకోవటంతో పాటు తగిన జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఎవరూ అనుమతి లేకుండా చెట్లను నరికివేయ వద్దని సూచించారు. గ్రామాల్లో నివసించే ప్రజలు ఇష్టానుసారంగా చెట్లను నరకకూడదని సూచించారు. ఈ కార్యక్రమం లో మెండోర సెక్షన్ ఆఫీసర్ గంగాధర్ పాల్గొన్నారు.

## వానలో తడిసేది పోలీసోడే...

### కానీ ఆగేది విధి కాదు: సిబ్బందికి రైన్ కోట్లు అందజేసిన ఎస్పీ జానకి

**డీజీపీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసులకు భద్రతా కిట్లు పంపిణీ - సిబ్బంది ఆరోగ్యానికే తొలి ప్రాధాన్యత అన్న ఎస్పీ**

తెలంగాణ స్టేట్ బ్యూరో,మహబూబ్ నగర్, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర): జోరు వాన కురుస్తున్నా... రోడ్డుపై నిలబడి ట్రాఫిక్ ను కంట్రోల్ చేసేది పోలీసే. బందోబస్తులో రాత్రంతా తడిసేది పోలీసే. అలాంటి పోలీసుల కష్టాన్ని గుర్తించి మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ వినూత్నంగా స్పందించారు.

రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ శాఖ తరపున శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ సిబ్బందికి ఉచితంగా అత్యాధునిక రైన్ కోట్లను పంపిణీ చేశారు.

**ఎస్పీ జానకి ఏమన్నారంటే...**

ప్రజలు వర్షం వస్తే ఇంట్లోకి వెళ్తారు, కానీ పోలీసులు వర్షంలోనే విధుల్లోకి వెళ్తారని ఎస్పీ అన్నారు. ప్రతికూల వాతావరణంలో కూడా ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న సిబ్బంది ఆరోగ్యం, భద్రత కూడా తమ బాధ్యతే అని స్పష్టం చేశారు. వర్షాకాలంలో



రోడ్లపై, ట్రాఫిక్ విధుల్లో, బందోబస్తులో ఉన్న ప్రతి ఒక్కరూ రైన్ కోట్లను తప్పనిసరిగా వాడాలని ఆదేశించారు. సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ మెరుగైన పని వాతావరణం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎస్పీ చేతుల మీదుగా రైన్ కోట్లు అందుకున్న సిబ్బందిలో ఆనందం వ్యక్తమైంది.

## మృతిచెందిన సహచరుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

భీంగల్, సెప్టెంబర్ 19 (విజన్ ఆంధ్ర) : భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామానికి చెందిన తమ సహచరుడు, ఎస్ఎస్‌సీ క్లాస్‌మేట్ రాఘవేంద్రరావు అకాల మరణం పట్ల ఆయన మిత్రులు తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మానవీయతతో ముందుకొచ్చిన ఎస్ఎస్‌సీ క్లాస్‌మేట్ మిత్రులు మృతుడి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు రూ.35,000 నగదును అందజేశారు. ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు మిత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్ల బాపూరావు, ప్రభాకర్, గణేష్ తోపాటు ఎస్ఎస్‌సీ క్లాస్‌మేట్ మిత్రులు పాల్గొన్నారు.

